ప్రజల మాట ప్రగతి బాట

మల్కాజిగిరి నియోజకవర్గం

# చెరువులు అందంగా.. ఆహ్లాదంగా..



మల్కాజిగిరి సఫిల్‌గూడ మినీ ట్యాంక్ బండ్ పైన వాకింగ్ ట్రాక్

మల్కాజిగిరి, నవంబర్ 4: చెవువుల సుందరీకరణ పనులు చేపట్టి అందంగా తీర్చిదిద్దుతున్నారు. పర్యాటకులు హాయిగా సేదతీరడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. పలు చెరువుల్లో ఇప్పటికే పనులు పూర్తి కాగా.. మరికొన్నింటిలో పనులు వేగంగా జరుగుతున్నాయి. మల్కాజిగిరి నియోజక వర్గంలో ఆరు చెరువులు ఉండగా.. మల్కాజిగిరి సర్కిల్‌లో సఫిల్‌గూడ , బండ చెరువు, రామకృష్ణాపురం చెరువు లు, అల్వాల్ సర్కిల్‌లో కొత్త చెరువు, మోతుకుల కుంట, చిన్నరాయుని చెరువులు ఉన్నాయి. ఈ చెరువుల కట్టలను పటిష్టం చేయడానికి అధికారులు చర్యలు తీసుకున్నారు. సఫిల్‌గూడ చెరువును రూ.15కోట్లతో సుందరీకరించి మినీ ట్యాంక్ బండ్‌గా అభివృద్ధిపరిచారు. రోజు ఉదయం, సాయంత్రం పర్యాటకుల కోసం తెరిచి ఉంటుంది. ల్యాండ్ స్కేప్ గార్డెన్, ఓపెన్ జిమ్, పిల్లలు ఆడుకోవడానికి ప్రత్యేక ఏర్పాట్లు, వాకింగ్ ట్రాక్‌ను ఏర్పాటు చేశారు. బండ చెరువును అభివృద్ధి చేయడానికి దాదాపు రూ.2కోట్లు వెచ్చించారు. అభివృద్ధిపనులు ముద్ధప్రాతిపదికన జరుగుతున్నాయి. రామకృష్ణాపురం చెరువు 65ఎకరాల్లో 2019లో రూ.11కోట్లతో అభివృద్ధిపనులు జరుగుతున్నాయి. అల్వాల్ సర్కిల్ పరిధిలోని చిన్నరాయుని చెరువు, మోతుకుల కుంట, కొత్త చెరువుల నుంచి వచ్చే మురుగు నీటిని మళ్లించడానికి దాదాపు రూ.50కోట్లతో బాక్స్ డ్రైన్‌లు నిర్మిస్తున్నారు. వరదముంపురాకుండా యుద్ధప్రాతిపదికన పనులు జరుగుతున్నాయి.



సఫిల్‌గూడ మినీ ట్యాంక్ బండ్ చెరువు వద్ద మురుగు నీటిని శుద్ధిచేస్తున్న ఎస్‌టీపీ ప్లాంట్

*మురుగు నీటి శుద్ధి ప్లాంట్(ఎస్‌టీపీ ప్లాంట్)*

సఫిల్‌గూడ చెరువులోకి మురికినీరుచేరి దుర్గంధం వెదజల్లడంతో చుట్టు పక్కల కాలనీల ప్రజలు ఇబ్బందులు పడ్డారు. అయితే మురుగు నీటిని శుద్ధిచేయడానికి దాదాపు రూ.5కోట్లతో ఎస్‌టీపీ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. ప్లాంట్‌లోకి వచ్చిన మురికి నీటిని శుద్ధిచేసిన తర్వాత సఫిల్‌గూడ చెరువులోకి వదులుతున్నారు. ఇక్కడ ఉన్న ప్లాంట్ సామర్థ్యాన్ని పెంచడానికి చర్యలు తీసుకుంటున్నారు. రామకృష్ణాపురం నుంచి కిందికి సఫిల్‌గూడ చెరువుకు వచ్చే మురికి నీటిని శుద్ధి చేయడానికి రూ.6కోట్లతో మరో కొత్త ప్లాంట్‌ను నిర్మిస్తున్నారు. పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. బండ చెరువు సుందరీకరణతో పాటు ఎస్‌టీపీ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడానికి నిధులు మంజూరైనాయి. చెరువులోని పూడికతీతతో పాటు గుర్రపు డెక్కను తొలగిస్తున్నారు. రానున్న రోజుల్లో బండ చెరవు కింద ఉన్న కాలనీలకు వరదముంపు రాకుండా చెరువు నుంచి పారే నీటిని ప్రత్యేక బాక్స్ డ్రైన్‌ల ద్వారా మళ్లించడానికి చర్యలు తీసుకుంటున్నారు.

## మల్కాజిగిరి నియోజకవర్గానికి రెండు నామినేషన్లు

మల్కాజిగిరి, నవంబర్ 4: మల్కాజిగిరి నియోజకవర్గం ఎన్నికలకు రెండు నామినేషన్‌లు వచ్చినట్లు ఎన్నికల అధికారి రవికిరణ్ అన్నారు. శనివారం ఓ పార్టీ అభ్యర్థి ప్రసన్ననాయుడు, తెలంగాణ ప్రజా జీవన్ రైతు పార్టీ నాయకుడు శోభన్‌బాబు నామినేషన్‌లు వేశారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి రవికిరణ్ మాట్లాడుతూ.. నామినేషన్లు వేయడానికి వస్తున్న అభ్యర్థులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని అన్నారు. నామినేషన్ వేస్తున్న వారి ప్రక్రియను సీసీ కెమెరా, వీడియో రికార్డింగ్ చేస్తున్నామని అన్నారు.

# సీఎం కేసీఆర్‌తోనే సుపరిపాలన సాధ్యం

- మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి
- గౌతంనగర్ డివిజన్‌లో ముమ్మరంగా ప్రచారం



గౌతంనగర్‌లో ప్రచారం చేస్తున్న మల్కాజిగిరి అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్ మేకల సునీతారాముయాదవ్, బీఆర్ఎస్ నాయకులు

నేరేడ్‌మెట్, నవంబర్ 4 : తెలంగాణ రాష్ట్రంలో సుపరిపాలన సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం గౌతంనగర్ డివిజన్‌లోని ఇందిరా నెహ్రూనగర్, జయగిరి లక్ష్మీనర్సింహస్వామినగర్, న్యూ వెంకటేశ్వరనగర్, జ్యోతినగర్, గోపాల్‌నగర్, న్యూమిర్యాలగూడ, తదితర ప్రాంతాల్లో స్థానిక కార్పొరేటర్ మేకల సునీతా రాము యాదవ్‌తో కలిసి ఆయన ఇంటింటికి తిరుగుతూ..బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో ప్రచారం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణను దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దిన కేసీఆర్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రాగానే రూ.2వేల ఆసరా పింఛన్‌ను రూ.5వేలకు పెంచడంతోపాటు మహిళల కోసం సౌభాగ్య లక్ష్మి పేరుతో కొత్త పథకాన్ని అమలు చేయనున్నట్లు చెప్పారు. ఈ పథకం ద్వారా ఆడపడుచుల బ్యాంక్ ఖాతాల్లో నెలకు రూ.3వేలు జమ అవుతాయని తెలిపారు. వచ్చే జనవరి నుంచి రేషన్‌దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తామన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో కోటి మందికి రూ.5లక్షలకు కేసీఆర్ జీవిత బీమా పథకం అమలు చేయనున్నట్లు చెప్పారు. గ్యాస్ సిలిండర్ ధరను బీజేపీ రూ.1000లకు పెంచితే..అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.400లకే అందించాలని కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారని వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధికి ఆకర్షితులై పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి సర్కిల్ ఇన్‌చార్జి జితేందర్ రెడ్డి, నర్సింహయాదవ్, నాయకులు మేకల రాముయాదవ్, సిద్ధిరాములు, పీవీ సత్యనారాయణ, గొల్లపల్లి కృష్ణగౌడ్, నగేశ్ గౌడ్, పరమేశ్, మల్లేష్‌యాదవ్, కాటంరాజు, నర్సింగ్, సత్యనారాయణ, వీరేషం యాదవ్, కృష్ణగౌడ్, కిట్టు, అనిత, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



గౌతంనగర్, జ్యోతినగర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి

### ఇంటింటికి బీఆర్ఎస్ ప్రచారం.. పాల్గొన్న కార్పొరేటర్లు



నేరేడ్‌మెట్ డివిజన్, బ్యాంకుకాలనీలో ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ మీన

నేరేడ్‌మెట్, నవంబర్ 4 : అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని కార్పొరేటర్లు మీనా రెడ్డి, మేకల సునీతారాముయాదవ్ అన్నారు. శనివారం నేరేడ్‌మెట్, వినాయకనగర్, గౌతంన గర్ లో బీఆర్ఎస్ గెలుపు కోసం ఇంటింటికి తిరుగు తూ ప్రచారం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి , కార్యక్రమాలకు కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. ప్రభుత్వ కార్యక్రమా లు ప్రజల్లోకి తీసుకెళ్లి బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపుకోసం కృషి చేయాలని పార్టీ శ్రేణులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రతి ఇంటికి తిరుగుతూ మ్యానిఫెస్టోను ఓటర్లకు అందజేశారు. మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి అభివృద్ధిని చూద్దామని తెలిపారు. ముచ్చటగా మూడోసారి మన ముఖ్యమంత్రి కేసీఆర్ సీఎం కావడం ఖాయమ ని అన్నారు. బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాలకు సముచిత న్యాయం జరుగుతుందని అన్నారు.

## బీఆర్ఎస్ పార్టీతోనే ప్రజలకు సంక్షేమం ..

మల్కాజిగిరి, అల్వాల్, నవంబర్ 4: బీఆర్ఎస్ పార్టీతోనే ప్రజలకు సంక్షేమమని వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబితాకిశోర్ అన్నారు. శనివారం వెంటాపురం డివిజన్‌లో కార్పొరేటర్ సబితాకిశోర్, అల్వాల్ డివిజన్‌లో కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డిలు అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డికి ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనిల్‌కిశోర్, మోసిన్, మధుసూదన్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, హరినాథ్, సునీల్‌రెడ్డి, వీఎన్ రాజు, ప్రేమ్‌కుమార్, సంజీవరెడ్డి, రాజు, నిర్మలరెడ్డి, వీణ, అమృత, వసుంధర తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణుల అభివృద్ధికి కృషి చేస్తాం. : అభ్యర్థి మర్రి



మల్కాజిగిరి డివిజన్‌లోని కనకరాజు తోట వద్ద జరిగిన బ్రాహ్మణుల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, అక్టోబర్ 4: బ్రాహ్మణుల అభివృద్ధికి కృషి చేస్తామని మల్కాజిగిరి అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం మల్కాజిగిరి డివిజన్‌లోని కనకరాజు తోట వద్ద బ్రాహ్మణ సేవ సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అలాగే.. మర్రి మమతారెడ్డి అల్వాల్ సర్కిల్ ఫాదర్‌బాలయ్య కాలనీలో ప్రచారం చేశారు. కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ అధ్యక్షుడు ప్రభాకర్, మాజీ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్, కమిటీ సభ్యులు సుధాకర్, అన్నదానం, సత్యనారాయణ, సూర్యకుమారి, నాగకుమారి, శ్రీనివాస్ పాల్గొన్నారు.



అల్వాల్ సర్కిల్‌లోని పాదర్‌బాలయ్య కాలనీలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న మర్రి మమతారెడ్డి

## అభివృద్ధిని చూసి ఓటు వేయండి

మల్కాజిగిరి, నవంబర్ 4: మల్కాజిగిరి నియోజక వర్గంలో బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధినిచూసి ఓటు వేయాలని అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం మల్కాజిగిరి, ఈస్ట్ ఆనంద్‌బాగ్, గౌతంనగర్ డివిజన్‌లలోని బస్తీలు, కాలనీల్లో ఆయన పాదయాత్ర చేసి సమావేశాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. సీసీ రోడ్లు, యూజీడీలు, బాక్స్ డ్రైన్‌ల నిర్మాణపనులు పూర్తి చేశామని అన్నారు. ఇంటింటికి నల్లా కనెక్షన్‌లు, నిరంతర విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి పనులతోపాటు సంక్షేమ పథకాల అమలుతో వివిధ పార్టీల నుంచి నాయకులు బీఆర్ఎస్‌లో చేరడం హర్షణీయమని, వారిని పార్టీలోకి ఆహ్వానిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సునీతారాము యాదవ్, మాజీ కార్పొరేటర్లు జగదీష్‌గౌడ్,ఆకుల నర్సింగరావు, నాయకులు బద్దం పరశురాంరెడ్డి, హుడా మాజీ డైరెక్టర్ వీరేశం యాదవ్, రాముయాదవ్, గౌలికర్ రవీందర్, కృష్ణ, మోహన్‌రెడ్డి, నాగకుమారి, విజయకుమారి, వైశాలి పాల్గొన్నారు.